క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని హైదరాబాద్‌చౌరస్తా నుంచి రైతు బజార్ వరకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేయడంతో పాటు డీపీఆర్ మార్పు చేసే పనుల్లో భాగంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ చౌరస్తా, తాతానగర్,పాత శిల్ప హోటల్, జగదేవ్‌పూర్ చౌరస్తా,ఎల్‌ఐసీ ఆఫీసు ఎదురుగా మీనానగర్, జలీల్‌పూర, ఏరియా ఆస్పత్రి, పాత గ్రంథాలయం, ప్రిన్స్‌చౌరస్తా వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సర్వీస్‌లను కొత్త ఎల్‌టీ లైన్‌కు మార్పు చేసేందుకు కొత్త సర్వీస్ వైరు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న భాస్కర్‌రావు

భువనగిరి : మహిళలు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక మాసుకుంట వద్ద గల రైతు వేదికలో మహిళా శక్తి మిషన్–2025 ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, కోటా జంగారెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, ప్రధాన కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేలు పాల్గొన్నారు.

కమిటీలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న దివ్య

భువనగిరిటౌన్: స్థానిక సంస్థల నోటిఫికేషన్ వచ్చే లోపు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కమిటీలు పూర్తి చేసుకోవాలని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా ఇన్‌చార్జ్ దివ్య అన్నారు. సోమవారం కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీలు కవిత వనజ రెడ్డి, జయ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప రాణి, మాధవి, రజిత, దీప, ఎస్ రేణుక, స్వాతి, అనిత, చింతకిది రేణుక, భానుమతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

భువనగిరి : మానవ అక్రమ రవాణాను అరికట్టాలని ఏఎంవో జాని అఫ్గన్ అన్నారు. సోమవారం పట్టణంలోని వెన్నెల కళాశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణ పై స్కూల్ అసిస్టెంట్లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మానవ అక్రమ రవాణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మానవ అక్రమ రవాణ నిర్మూలనకు సఖి, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098,100,181,1930 సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కోర్డినేటర్ మిథిలిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : ఈ నెల 19న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదిరాందేవ్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, మంజుల, శిరీష, ఉమారెడ్డి, స్నేహ, రమాదేవి, ఉదయ్ శ్రీ, మానస తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల లీడర్ ఎన్నిక



ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

మోటకొండూర్: ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా మండలంలోని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థి లీడర్ ఎన్నికను నిర్వహించారు. ఎన్నికల మాదిరిగా బ్యాలెట్ బాక్స్ విధానంతో ఓటింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో 96 మంది విద్యార్థులకు గాను 87 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్కూల్ పీపుల్ లీడర్‌గా అరే యశస్విత, డై స్కూల్ పీపుల్ లీడర్‌గా దొంతి సంతోష్ గెలుపొందారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మోర బాలగంగాధర్‌రెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, జెక్క యాదిరెడ్డి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యం

చౌటుప్పల్ : నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని జిల్లా ఉప వైద్యాధికారి యశోద, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డిలు అన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాంటంరాజు, వైద్యులు సంపత్‌కుమార్, జయంత్, నరేష్, శివకుమార్, సౌజన్య, సిబ్బంది పారిజాత, ప్రణతి, జ్యోతి, అన్నపూర్ణ, రజిత, మనోహర్, సత్యనారాయణ, శశికళ, ఝాన్సీ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శిల్పిని అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు సోమవారం నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాఅధికారి సుమలత, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, సీహెచ్‌వో మురళీధర్ రెడ్డి, అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఎంపీడీఓ జలెందర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, వైద్యులు సాయి శోభ, ప్రోగ్రాం ఆఫీసర్, ప్రసిద్దు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట : నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని ఎంపీడీఓ రాములు, సీడీపీఓ వెంకటరమణ అన్నారు. సోమవారం మునిపంపుల పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.జ్యోతి, వైద్యాధికారి అశ్వినికుమార్, సీహెచ్‌ఓ చంద్రకళ, సూపర్‌వైజర్ హేమలత, హెచ్‌ఈఓ గోపాలు, ఎన్ఎస్ఎం శ్యామల, మంజుల, సాధియా సునీత, అంగన్‌వాడీ టీచర్ నవనీత తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : అల్బెండజోల్ మాత్రల పంపిణీలో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

మోత్కూరు : జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్బెండైజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.బాలాజీ, మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్.అమరావతి, సీహెచ్‌ఓ దేవకి, హెల్త్ వర్కర్లు షమీముల్లా, ఊర్మిళ, వెంకన్న, ఏఎస్ఎంలు సైదమ్మ, రేణుక పాల్గొన్నారు.

బీబీనగర్ : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై సోమవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు డీహెంఎచ్‌ఓ శిల్పిని మాట్లాడుతూ 6నుంచి 19 సంవత్సరాల లోపు గల వారందరు నులి పురుగుల నివారణ మాత్రలను నమిలి మింగాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక పాల్గొన్నారు.

తుర్కపల్లి : నులి పురుగు నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి ఎంపీడీఓ గీతారెడ్డి , మండల వైద్యాధికారి రూచిరాం రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ లో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయిశోభ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి శ్రీవాణి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు నర్సింహారావు, సూపర్‌వైజర్లు అరుంధతి, శ్రీదేవి, శ్రీనివాస్, డాక్టర రంజిత్‌కుమార్, ఆరోగ్యకార్యకర్తలు లక్ష్మణ్‌బాబు, లత, జానకి, సుమతి, అనురాధ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్‌రెడ్డి

మోటకొండూర్: మండల కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, ఎంఈఓ రఘురాంరెడ్డి, డాక్టర్ మోజెస్‌రాజ్, హారిక, పార్వతమ్మ, నరసింహ, సుగుణ, అంజుమ్, సైదులు, యాకయ్య, సుభాషిని, ధనమ్మ, విజయరాణి, నిర్మల తదితరులు ఉన్నారు.

రాజాపేట : నులిపురుగుల నివారణకు కృషిచేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, బాలబాలికలకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రేమలత, వైద్య సిబ్బంది బిక్య నాయక్, ఉపేందర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయాలు సిద్ధం

- జిల్లాలో ఆరు మున్సిపాలిటీల్లో 104 కార్యాలయాల ఏర్పాటు
- త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

భువనగిరిటౌన్ : ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం..పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడానికి గాను మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వం వార్డు కార్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో 104 వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే వార్డు కార్యాలయాల ఏర్పాటు ప్రక్రియ పూర్తయింది. త్వరలోనే వార్డు కార్యాలయాలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా వార్డు అధికారులను నియమించింది.

ప్రజల చెంతకు సేవలు..

వేగంగా విస్తరిస్తున్న పట్టణాల వైశాల్యంతో పాటు శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. కానీ పని ఒత్తిడి, సిబ్బంది కొరత తదితర కారణాలతో మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజల సమస్యల గుర్తింపు, పరిష్కారంపై పూర్తిస్థాయిలో శ్రద్ధ చూపలేకపోతున్నారు. అలాగే ఇంటి నెంబర్ల కేటాయింపు, కొలతల సేకరణ పూర్తి స్థాయిలో నిర్వహించకపోవడం, ఆస్తిపన్ను, నీటి పన్ను వసూళ్లలో వెనుకబడుతుండడం తో పట్టణాల ఆదాయం తగ్గుతోంది. దీంతో ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. . ప్రజా సమస్యలను త్వరితగతి పరిష్కరించాలి.. ప్రజలకు జవాబదారీగా ఉండాలనే లక్ష్యంతో వార్డు వార్డు అధికారులు, వార్డు కార్యాలయాల వ్యవస్థను రూపొందించింది. వార్డు పరిధిలోని మున్సిపల్ కమ్యూనిటీహాల్ ఇతర మున్సిపల్ భవనాల్లో కార్యాలయాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సరిపడా భవనాలు లేకుంటే రెండు వార్డులకు కలిపి ఒకే కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వార్డు కార్యాలయాల్లో సామగ్రి ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుటున్నారు. ఇప్పటికే వార్డు కార్యాయాలయ నేమింగ్ బోర్డులు.. కార్యాలయంలో కనీసం ఐదు మంది కూర్చునేందుకు కుర్చీలతో పాటు, టేబుల్, చైర్ , స్టేషనరీ సామగ్రీని సిద్ధం చేస్తున్నారు.



సమ్మద్ చౌరస్తా వద్ద ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వార్డు కార్యాలయం

మధ్యవర్తిత్వంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

భువనగిరిటౌన్ : మధ్యవర్తిత్వంతో సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత అన్నారు. 90 రోజుల మధ్యవర్తిత్వపు కాంపెయిన్‌లో భాగంగా జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యాలయంలో సోమవారం మధ్యవర్తిత్వ న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయస్థానాలకు వెళ్లకుండా మధ్య వర్తిత్వ ప్రక్రియ ద్వారా వైవాహిక, వాణిజ్య, సివిల్, డబ్బుకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకోవచ్చన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. అనంతరం మధ్యవర్తిత్వం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు నాయకం రమేష్ కుమార్, మధ్యవర్తిత్వ న్యాయవాదులు రాజిరెడ్డి, నాగేంద్రమ్మ, సత్యనారాయణ పలువురు నాయకులు తది తరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

భువనగిరి : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్ర ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆస్పత్రిలో జరుగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తూ ప్రైవేటు ఆస్పత్రులను ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు. ఆస్పత్రి దనపు గదుల నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు చేయాలన్నారు. ఆ అంతకు ముందు ఆస్పత్రిలో రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని 9,13, 20, 30వ వార్డులో ఎమ్మెల్యే ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. 13వ వార్డులో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను, 9వ వార్డులో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేశం , నాయకులు పోత్నక్‌ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు గుర్రాల శ్రీనివాస్, ఎండీ మజాహార్, ఈరపాక నరసింహ, వెంకటేశం, సలావుద్దీన్ పాల్గొన్నారు.



భువనగిరి : రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

అరెస్టు చేయడం తగదు

భువనగిరిటౌన్ : రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం తగదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ అపాయిట్‌మెంట్ అడగడానికి వెళ్లిన నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశ భవిష్యత్‌ని కాపాడుకోవడానికి యువత మేధావులు, విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు మజహార్ ఉన్నారు.

విద్యార్థులతో స్నేహంగా మెలగాలి : కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్ : విద్యార్థులతో టీచర్లు స్నేహ పూర్వకంగా మెలగాలని కలెక్టర్ హనుమంతురావు అన్నారు. బీబీనగర్‌లోని గురుకుల పాఠశాల, కళాశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. భోజన నాణ్యతను, విద్యార్థులకు అందజేసిన యూనిఫాంలు, బ్యాగ్‌లు ఇతర సామగ్రిని పరిశీలించారు. టీచర్లు, సిబ్బంది హాజరు రికార్డును పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ హాస్టల్‌కు కొత్తగా వచ్చిన విద్యార్థులు వాతావరణాన్ని అలవాటు చేసుకునేలా టీచర్లు వారి పట్ల స్నేహ పూర్వకంగా మెలగాలని, హోమ్‌సిక్‌తో బాధపడుతున్న విద్యార్థులతో టీచర్లు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పరిస్థితులను గమనించాలని, ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పట్టిన మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని అన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధ్యతల స్వీకరణ

బీబీనగర్: బీబీనగర్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా సివిల్ సప్లయ్ అధికారి హరికృష్ణ సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులతో సమావేశమై మండలంలోని కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహించిన సుభాషిణి డీహెచ్ఎస్ఓగా బదిలీపై వెళ్ల వెళ్లారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి నుంచి చౌదర్‌పల్లి మర్యాల సబ్ స్టేషన్ వరకు అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం చీకటిమామిడి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. కాగా ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వినోద్ నాయక్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

వలిగొండ : మండలకేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్ టై బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సంకోజు భాస్కర్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, ఐటిపాముల రవి, బత్తిని పాండు, బత్తిని నగేష్ గౌడ్, బత్తిని చిన్న నాగేష్ గౌడ్, ఉపాధ్యాయులు పెద్ది శ్రీధర్, జ్యోతి, ఎండీ. జిలాని తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు..

మోటకొండూర్ : మండలంలోని అమ్మనబోలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం బీస నిర్మలమ్మ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బీస కృష్ణంరాజు గౌడ్ క్రీడా దుస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, బీస కవిత, హెచ్‌ఎం కె సోమయ్య, శైలజ, నాయిని రాంచంద్రారెడ్డి, జ్యోతిలక్ష్మీ, స్వామి, తామసమ్మ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా మల్లేష్

యాదగిరిగుట్ట : బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా మల్లాపురం గ్రామానికి చెందిన ఒగ్గు మల్లేష్‌ను నియమిస్తూ సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ర్యాకల రమేష్, నాయకులు శారాజీ రాజేష్, కర్రె చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్య తీసుకోవాలి

భువనగిరి టౌన్ : తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో దళితులకు చెందిన ఇంటి స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆ గ్రామానికి చెందిన పలువురు కలెక్టర్ హనుమంత రావును కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, సిలువేరు దుర్గయ్య, వల్లపు భగవంతు, గోపాలపురం చెందిన బాధితులు కాశ బోయిన పెద్దలు, మోత్కుపల్లి నరసింహులు, గడ్డ కింది రామయ్య ఉన్నారు.

అధికారుల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి – కనుముకుల గ్రామానికి వెళ్లే మార్గంలో వర్షాలకు వరద నీరంతా వచ్చి రోడ్డుపైన చేరింది. సోమవారం ఇరిగేషన్ ఏఈ మమత, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, సర్వేయర్ సాయికుమార్ పరిశీలించారు. స రోడ్డు పక్క నుంచి కాలువను ఏర్పాటు చేసి నీటిని రాయినికుంటలోకి వెళ్లేలా చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ప్రభుత్వ విప్

గుండాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులుగా అనర్హులను ఎంపిక చేశారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని మాసాన్‌పల్లి, మరిపడిగ, సీతారాంపురం, వెల్మజాల, అనంతారం , సుద్దాల, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు బొంత ఎల్లయ్య, లక్ష్మిల ఇంటిని ఆయన పరిశీలించారు. వారం రోజుల లోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని.. ఇంటి నిర్మాణానికి తన వంతుగా 50 బస్తాల సిమెంటు అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ ప్రజా ప్రతినిధులు డి.కృష్ణారెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఎండీ షర్ఫోద్దీన్, ఇమ్మడి దశరథ గుప్తా, దేవనబోయిన అయిలయ్య, కొడపర్తి భాస్కర్, టి.వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, తహసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు, ఏఈలు కావ్యశ్రీ, సుధాకర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



గుండాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రభుత్వ భూమి ఇచ్చి ఆదుకోవాలి

భువనగిరిటౌన్ : గంధమల్ల రిజర్వాయర్‌లో పూర్తిగా భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వ భూమి ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ భూమి ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐజిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శి గుంటిపల్లి సత్తయ్య, సిపిఐ నాయకులు కలకుంట్ల సత్యనారాయణ, రైతులు బాదిని సుదర్శన్, బోల్ల జహంగీర్, జక్కుల బాలయ్య, కొత్తపల్లి బాల నరసయ్య, బాధిని బాలయ్య, కొత్తపల్లి రాజు కుమ్మం నరసింహులు, కొత్తపల్లి వెంకటేశం, బోల్ల బిక్షపతి చిరిగిరి నర్సయ్య, జక్కుల వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు

మోత్కూరు : మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఏఎస్‌వో కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు లింగంపల్లి రఘువర్ధన్‌రావు, ఎడ్ల నరేందర్, గొలుసుల శ్రీనివాస్, రేవల్లి రవిప్రసాద్, కోల మహేష్, కొయ్యలకారి జహంగీర్, కొండయ్య, కురుమేటి యాదయ్య, మహ్మద్ రఫీ, లక్ష్మి, ధనమ్మ, బీసు మధు, మనోహరాచారి, వెంకన్న పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడేది కాంగ్రెస్సే

చౌటుప్పల్ రూరల్ : దేశంలో మత సామరస్యాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీయే అని చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలోని దేవాదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. నూతన చైర్మన్‌గా పన్నాల రాజిరెడ్డి,ధర్మకర్తలుగా అవుల శ్రీశైలం,బోమ్మ సాలయ్య,బోమ్మ లింగస్వామి,పున్న పద్మ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, బాబాషరీఫ్, మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్, నాయకులు జంగారెడ్డి, సురుగు శ్రీనివాస్,అత్తపురం వెంకట్‌రెడ్డి, వరకాంతం సరళ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు నేహల్, జగన్, ఉదయ్, నరేందర్, మహేష్, సతీష్, కీర్తన, ఉమ, మౌనిక పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్‌ను సోమవారం పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పుల్కరం మల్లేష్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, తాడూరు లక్ష్మినర్సయ్య, బీసీ సంఘం నాయకులు పెండెం వెంకటేశ్వర్లు, గీత పనివారల సంఘం మండల అధ్యక్షుడు బత్తిని శ్రీను, గొలుసుల యాదగిరి, ఎడ్ల ఆనంద్, నిలిగొండ అశోక్, పసుల అంజయ్య, కడమంచి భాష, జంగ లింగం తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మేడ్చల్ ల్ జిల్లా గాజులరామారంలో నిర్వహించే సీపీఐ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో సీపీఐ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కొల్లూరి రాజయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిగుళ్ల లింగం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు మూల పోచయ్య, కొమురయ్య, నర్సింహులు, కిష్టయ్య, సిద్దులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఈ నెల 19నుంచి 22 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, సంజీవ, సుధాకర్, రాములు, వెంకటేష్, నర్సింహ్మా, మంకులు, అంజయ్య, భిక్షపతి, యాదయ్య, దర్శన్, కృష్ణ పాల్గొన్నారు.

బీజేపీకి అనుబంధంగా పని చేస్తున్న ఎన్నికల సంఘం



నిరసన ప్రదర్శన చేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనుబంధ సంస్థగా పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, వనం రాజు, అన్నంపట్ల కష్ణ, కొండమడుగు నాగమణి, కమిటీ సభ్యులు అబ్దులాపురం వెంకటేష్, వల్దాస్ అంజయ్య, నాయకులు లావుడియ రాజు,ఈర్ల రాహుల్, వేముల నాగరాజు, బుగ్గ ఉదయ్, మైసోల్ల నరెందర్, సతీష్, మహేష్, నేహాల్ తదితరులు పాల్గొన్నారు. 32వ వార్డులో సీపీఎం పట్టణ కమిటీ కార్యదర్శి మాయ కృష్ణ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు వల్దాస్ అంజయ్య, కొత్త లక్ష్మయ్య, రాహుల్, వల్దాస్ జంగమ్మ, మిద్దబోయిన సుందర్, సతీష్, మహేష్, నిహాల్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి తనిఖీ చేశారు. గురుకుల పరిసరాలు, మరుగుదొడ్లు, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. 650మంది విద్యార్థినీలకుగాను స్కావెంజర్ ఒక్కరే ఉన్నట్లు ప్రిన్సిపల్ స్మిత మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా దీంతో గురుకులంలో పారిశుద్ధ్య పనులను చేపట్టేందుకు మున్సిపల్ కార్మికులను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివీస్ పరిశ్రమ యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి పారిశుద్ధ్య కార్మికులను సీఎస్ఆర్ నిధులతో సమకూర్చాలని సూచించారు. ఆయన వెంకట మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలోని నాలుగో వార్డులో సోమవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎ.సత్తయ్య, పి.రాములు, జి.శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ఆంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.